## సీఎం ప్రజావాణిని సందర్శించిన అమెరికన్లు

హైదరాబాద్.అమృత్ తెలంగాణ: సీఎం ప్రజావాణిని అమెరికాకు చెందిన పారిశ్రామికవేత్తలు రాబర్ట్ హల్, శ్రీక్స్ సూగోడ్, చరణ్ గుంటీ సందర్శించారు. మంగళవారం మహాత్మా జ్యోతిబాపులే ప్రజాభవన్‌లో జరిగిన సీఎం ప్రజావాణికి వచ్చిన అమెరికన్లు అక్కడి పని తీరును పరిశీలించారు. ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించడం హెల్ప్ డెస్క్ ఎన్నారైల కోసం ఏర్పాటు చేసిన ప్రవాసి ప్రజావాణి డెస్క్ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్య ప్రజావాణి నిర్వహణ తీరును వివరించారు. సీఎం ప్రజావాణితో ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారమవుతున్నాయనీ, పని తీరు ఎంతో బాగుందని అమెరికన్లు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అమెరికన్లను చిన్నారెడ్డి శాలువాతో సన్మానించారు.


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక


## ఆటో డ్రైవర్లకిచ్చిన హామీలు అమలు చేయాలి

ముషీరాబాద్ : అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆటో డ్రైవర్లకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద 'ఆటో ఆకలి కేకలు' పేరుతో మహాసభ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికులు తరలివచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆటో జేఏసీ చైర్మెన్ గాజుల ముఖేష్‌గౌడ్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని, సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు. మహాలక్ష్మి పథకం వల్ల నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న ప్రతి ఆటోడ్రైవర్ కుటుంబానికీ రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించి కుటుంబంలో ఒక్కరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని ఆటో డ్రైవర్లకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించాలన్నారు.


సంపుటి: 01 సంచిక : 227. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.28.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# గురుకులాలకు అద్దె బకాయిల గుబులు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లో అద్దె బకాయిల అంశం గుబులు పుట్టిస్తోంది. దాదాపు పది నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం అద్దెలు చెల్లించకపోవడంతో భవనాలు ఖాళీ చేయాలంటూ యజమానులు ప్రిన్సిపాళ్లపై ఒత్తిడి తెస్తున్నారు. మరోవైపు అద్దెకు సంబంధించిన ఒప్పందం గడువు ముగియడంతో తమ భవనాలు తక్షణమే ఖాళీ చేయాలని ఇప్పటికే 63 గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లకు వారు ఖరాఖండిగా తేల్చిచెప్పినట్లు సమాచారం. దీంతో గురుకుల సంస్థల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రభుత్వ బకాయిలు పెద్దఎత్తున పేరుకుపోవటంతో పాటు ప్రయివేటుకు ఇచ్చుకుంటే నెలా నెలా ఠంఛనుగా అద్దె వసూలు చేసుకోవచ్చని యజమానులు భావిస్తున్నట్టు తెలిసింది. మైనారిటీ గురుకులాల్లోనూ అద్దెలు ఏడాదికిపైగా పెండింగ్‌లోనే ఉన్నాయి.

అద్దె లేదు.. నిర్వహణ భారం

గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లోని భవనాల యజమానులు ఎక్కువగా గురుకుల పాఠశాలలను ఖాళీ చేయాలని అధికారులకు స్పష్టం చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లోని భవనాలకు మంచి డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో అద్దె సక్రమంగా రాని గురుకుల పాఠశాలలకు బదులుగా ఇతర ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలకు వాటిని కిరాయికిస్తే.. బాడుగ నెలవారీగా వస్తుందనీ, పైగా ఎక్కువ మొత్తంలో డబ్బులు వచ్చే అవకాశముందనే ఆలోచనతో యజమానులు తమ భవనాలు ఖాళీ చేయాలంటూ ప్రిన్సిపాళ్లపై ఒత్తిడి చేస్తున్నారు. మరోవైపు ఏటా అద్దె పెంపు సైతం నిలిచిపోవడం కూడా ఇందుకు మరో కారణంగా కనిపిస్తోంది. ఇంకోవైపు భవనాలకు రెగ్యులర్ రిపేర్లు, కొన్ని గురుకులాల్లో తాగునీరు, ఇతర అవసరాలకు నీటిని ట్యాంకర్ల ద్వారా తెచ్చి సరఫరా చేయాల్సి ఉండటంతో యజమానులకు అది ఇబ్బందికరంగా మారుతోంది. నెలవారీ అద్దెబిల్లు రాకపోగా.. ప్రతినెలా సొంతంగా ఖర్చులు భరించాల్సి రావడంతో వాటిని ఖాళీ చేయించడమే ఉత్తమమని రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు భవనాల యజమానులు భావిస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికల్లా(జూన్ మొదటి వారం) భవనాలను ఖాళీ చేయాలని ఇప్పటికే ప్రిన్స్‌పాళ్లకు స్పష్టం చేశారు. కొంతమంది యజమానులు ఇప్పటికే భవనాల గేట్లకు తాళాలు వేసినట్టు క్షేత్రస్థాయి సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

అద్దె భవనాల్లో 662 గురుకులాలు

ప్రస్తుతం గురుకులాల అద్దె బకాయిలు రూ.215 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్టు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. కాగా యజమానులు గురుకుల సొసైటీలపై ఒత్తిడి చేస్తున్నప్పటికీ.. ప్రభుత్వం పైసా విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలోనే యజమానులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఐదు ప్రభుత్వ గురుకుల సొసైటీలున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నాలుగు గురుకుల సొసైటీలుండగా..విద్యాశాఖ పరిధిలో జనరల్ గురుకుల సొసైటీ ఉంది. వీటి పరిధిలో 1,023 గురుకుల పాఠశాలలు, కళాశాలలున్నాయి. ఇందులో 662 విద్యా సంస్థలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. వీటికి నెలకు సుమారు రూ.20 కోట్ల మేర అద్దె రూపంలో చెల్లించాల్సి ఉంది. అయితే గత 10 నెలలుగా అద్దె బిల్లులను ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో మొత్తం బకాయిలు రూ.215 కోట్లకు చేరాయి. వీటిని విడుదల చేయాలంటూ అధికారులపై తీవ్రస్థాయిలో ఒత్తిడి చేస్తున్నా ఫలితం లేదని యజమానులు చెబుతున్నారు.

# పోరాటం కొనసాగిస్తాం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హెచ్‌కే ఆస్పత్రి తమ తప్పులను ఒప్పుకుని సరిదిద్దుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అంతర్జాతీయ క్రీడాకారిణి, వెల్‌నెస్ ఆఫ్ ఉమెన్ ప్రయివేట్ లిమిటెడ్ ఎండీ పూర్ణిమ మండవ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న నకిలీ, అర్హత లేని డాక్టర్లు, అలాంటి వారితో నడుస్తున్న క్లినిక్‌లు, ఆస్పత్రులను తాము ఎండగడుతున్నట్టు చెప్పారు. ఈ క్రమంలో హెచ్‌కే క్లినిక్‌కు సంబంధించిన సమాచారంతో ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రయత్నించినట్టు చెప్పారు. అయితే సోమవారం హెచ్‌కే ఆస్పత్రి నిర్వాహకులు మీడియా సమావేశం నిర్వహించి డీజీపీకి ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయస్థానంలో తమపై పరువు నష్టం దావా వేయనున్నట్టు హెచ్చరించారని తెలిపారు. అలాంటి బెదిరింపులకు అదిరేది, బెదిరేది లేదని పూర్ణిమ స్పష్టం చేశారు. తమ పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు. తాము ప్రశ్నలను లేవనెత్తిన తర్వాత అంటే 2024 తర్వాత ఆస్పత్రిలో మారిన వాటిని మాత్రమే హెచ్‌కే ఆస్పత్రి నిర్వాహకులు చెబుతున్నారనీ, అంతకు ముందు సంగతేంటని నిలదీశారు. 2024 తర్వాతైనా తప్పులు సరిదిద్దుకున్నందుకు తాము సంతోషిస్తున్నట్టు తెలిపారు. తమ పోరాటం తర్వాతే హెచ్‌కే ఆస్పత్రి డాక్టర్లను నియమించుకుందని తెలిపారు. న్యాయవాది హనుమంతరావు మాట్లాడుతూ అర్హత లేని వైద్యుల చికిత్సలతో పలు సందర్భాల్లో దుష్ప్రభావాలతో పాటు కొన్ని సార్లు మరణాలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ట్యాక్స్ ఎక్స్‌పర్ట్, హెచ్‌కే ఆస్పత్రి పూర్వ క్లయింట్ దుర్గాంజలి మాట్లాడుతూ, హెచ్‌కే ఆస్పత్రి జీఎస్టీ ఎగవేస్తున్నట్టు ఆరోపించారు. ఈ సమావేశంలో వెల్‌నెస్ ఆఫ్ ఉమెన్ ప్రయివేట్ లిమిటెడ్ డైరెక్టర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పనిభారాలు తగ్గించేందుకే తాత్కాలిక నియామకాలు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాలను దశల వారీగా పరిష్కరిస్తామని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ స్పష్టంచేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని టీజీఎస్ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి ఎంప్లారు వెల్ఫేర్ బోర్డు సభ్యులతో మంగళవారం నాడాయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ బోర్డు సభ్యుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలో ఒకప్పటి ఆర్థిక పరిస్థితులు, ఇప్పటి కార్మికుల స్థితిగతులు, యాజమాన్యం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించామనీ, మెడికల్ అన్‌ఫిట్ అయిన మరో 537 మందికి కూడా ఉద్యోగాలిచ్చామన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పనిభారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతున్నామనీ, దీనిపై కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. సంస్థలో 3,036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందనీ, సాంకేతిక కారణాలవల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతున్నదని వివరించారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా, ఉద్యోగులు ఎంతో సమయమ నంతో ఉన్నారని చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగులు, సంస్థ ప్రయోజనాలు ఉంటాయో తప్ప ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవని స్పష్టం చేశారు. అన్ని నిర్ణయాలు పారదర్శకంగా, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటాయన్నారు. యాజమాన్యానికి, సిబ్బందికి వెల్ఫేర్ బోర్డు సభ్యులు అనుసంధాన కర్తల్లాగా పనిచేయాలని సూచించారు. ప్రతి సమస్యను పై అధికారుల దృష్టికి స్వేచ్ఛగా తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, ఖుష్రోషా ఖాన్, సోలోమన్, వెంకన్న, రాజశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప తదితరులు పాల్గొన్నారు.

# అధికారులూ జాగ్రత్త




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: "కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దు. వైఫల్యాలుంటే సరిదిద్దుకోవాలి. కావాలని ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే వెంటనే వివరణ ఇవ్వండి. చిన్న చిన్న సమస్యలుంటే తక్షణమే పరిష్కరించండి. ఒక్క నిమిషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు. అవసరమైతే లోకల్ గోడౌన్లను లీజుకు తీసుకోండి. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, రుతుపవనాలు, వానాకాలం పంటల సాగు అంశాలపై మంగళవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వానలు ముందుగా రావడం వల్ల కొన్ని చోట్ల ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తాయని అన్నారు. చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం భరోసా ఇచ్చారు. ధాన్యం సేకరణను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైతే స్థానికంగా గోదాములు అద్దెకు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

"'యాసంగిలో గతేడాది 42 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొంటే, ఈసారి 64.50 లక్షల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 90శాతం ధాన్యం సేకరణ పూర్తయింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 48 గంటల్లో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నాం. ఈ సీజన్‌లో ఇప్పటికే రూ.12,184 కోట్లు చెల్లించాం" అని సీఎం వివరించారు. అధికారులు, జిల్లాల్లో కలెక్టర్లు సమర్థవంతంగా పని చేయటం వల్లనే ప్రభుత్వం ఈ విజయం సాధించిందని వారిని అభినందించారు. దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో ఈ ఏడాది 2.75 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి సాధించటం, రైతులు సాధించిన విజయమని సీఎం అన్నారు. 21 జిల్లాల్లో ధాన్యం సేకరణ విజయవంతంగా సాగగా, 12 జిల్లాల్లో అక్కడక్కడ ఆందోళనలు జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళితే ఈ సమస్యలన్నీ అక్కడికక్కడే పరిష్కారమవుతాయని సీఎం అన్నారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు పెద్దగా ప్రచారంలోకి వస్తున్నాయనీ, కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత ఆందోళనలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేసిన ఘటనను ఉదాహరించారు. అందుకే కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను దాచిపెట్టకుండా వెల్లడించాలని ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వంపై విష ప్రచారం చేసే వారిపై కేసులు పెట్టేందుకు వెనుకాడ వద్దని సూచించారు.

వ్యవసాయ ప్రణాళికకు అనుగుణంగా రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాటిని బ్లాక్ మార్కెట్ చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడంతో పాటు నేర చరిత్ర ఉన్న వారిపై పీడీ యాక్ట్ పెట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఎంపిక చేసిన మండలాల్లో విజయవంతంగా అమలవుతున్న ఈ చట్టాన్ని త్వరలోనే రాష్ట్రమంతటా అమలు చేస్తామని చెప్పారు. జూన్ మూడు నుంచి 20 వరకు రాష్ట్రమంతటా నిర్వహించే మూడో దశ రెవెన్యూ సదస్సులకు ఇన్‌చార్జి మంత్రులు షెడ్యూల్ రూపొందించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వద్దని సీఎం కలెక్టర్లకు సూచించారు. ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల తుది జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తహసీల్దార్, ఎంపీడీవో, కార్మిక అధికారి, స్వయం సహాయక సంఘం సభ్యులతో మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. మేస్త్రీల చార్జీలు, స్టోన్ మెటల్ వంటి ధరలను కట్టడి చేసే బాధ్యతను ఈ కమిటీకి అప్పగించాలని ఆదేశించారు. ఇసుక దందాతో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఉచిత కూపన్లను సకాలంలో అందించాలని పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ముందుగా వచ్చిన వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు, జ్వరాలు ప్రబలే ప్రమాదముంటుందని సీఎం వైద్యారోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ఏజెన్సీ ఏరియాలు, అటవీ ప్రాంతాలున్న జిల్లాల కలెక్టర్లు ప్రజారోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పొరుగు రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు కూడా నమోదవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సూచించారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. లోతట్టు

ప్రాంతాలు జలమయం కాకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఇన్‌చార్జి మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలని రేవంత్ సూచించారు. ధాన్యం సేకరణ, భూభారతి రెవెన్యూ సదస్సులు, వానాకాలం పంటల సాగు సన్నద్ధ ప్రణాళికపై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించాలని చెప్పారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. జూన్ 1 నాటికి జిల్లాల వారీగా ఈ అంశాలన్నింటితో పూర్తి నివేదికను అందించాలని మంత్రులకు, కలెక్టర్లకు సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# 19 ఏండ్ల తర్వాత 'కారుణ్యం'



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కారుణ్య నియామకం కోసం 19 ఏండ్లుగా ఎదురుచూస్తున్న ఓ కుటుంబానికి సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం కలిగించారు. దానికోసం అవసరమైతే నిబంధనలు సడలించాలని ఆదేశించడంతో ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఓ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి న్యాయం దక్కింది. వరంగల్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ బీ భీమ్‌సింగ్ సర్వీస్‌లో ఉండగా 1996 సెప్టెంబర్ 24న నక్సలైట్లతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు. తండ్రి మరణం నేపథ్యంలో ఆయన కూతురు బీ రాజశ్రీ కారుణ్య నియామకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే వివిధ సాంకేతిక కారణాలు చూపిస్తూ గత ప్రభుత్వాలు ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించాయి. దీనిపై ఆమె అనేకసార్లు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన సీఎం నిబంధనలు సడలించైనా, ఉద్యోగం ఇవ్వాలని ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులను ఆదేశించారు. దీనితో రాజశ్రీకి హోం శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రాజశ్రీ తన కుటుంబంతో కలిసి వచ్చి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కూడా వారి వెంట ఉన్నారు.

# ఫార్మా పేరుతో అల్ప్రాజోలం దందా

కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: మహారాష్ట్ర కేంద్రంగా సాగుతున్న నిషేధిత మత్తు పదార్థాల తయారీ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఫార్మా కంపెనీ కేంద్రంగా అక్రమంగా అల్ప్రాజోలంను ఉత్పత్తి చేస్తున్న ముఠా గుట్టురట్టు చేసినట్టు సీపీ సాయి చైతన్య తెలిపారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కమిషనరేట్‌లోని కార్యాలయంలో సీపీ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. నార్కోటిక్ డ్రగ్ బృందం ఇంటర్న్‌షిప్ ద్వారా బోధన్ రూరల్ సీఐ విజరు బాబు ఆధ్వర్యంలో అల్ప్రాజోలం కేసు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా మహారాష్ట్రలోని సతారాలో సూర్యప్రభ ఫార్మాకెన్ ఇండిస్టీలో నిషేధిత మత్తు పదార్థాలు తయారీ అవుతున్నట్టు గుర్తించారు. ఇండిస్టీ నడుపుతున్న అమర్ సింగ్ దేశ్ముఖ్, ప్రసాద్ కదేరీ, బయో సిమ్యులెంట్ కంపెనీ యజమాని బాబురావు, అల్ప్రాజోలం కొనుగోలు చేసిన లక్ష్మణ్ గౌడ్, రాశి ట్రేడర్స్ ఫార్మా కంపెనీ విశ్వనాథ్‌ను అరెస్టు చేసినట్టు తెలిపారు. నిందితులు తెలంగాణలోని కల్లు డిపోలకు అక్రమంగా అల్ప్రాజోలం రవాణా చేస్తున్నట్టు గుర్తించామని సీపీ వెల్లడించారు. లక్ష్మణ్‌గౌడ్ ఇచ్చిన సమాచారంతో నిందితులు బోధన్ గ్రామీణ పరిధిలోని సాలూరు గ్రామంలో లక్ష్మణ్‌గౌడ్‌కు 2.5 కిలోల ఆల్ప్రాజోలం డెలివరీ చేసే సమయంలో పోలీసులు అరెస్టు చేశారు. తదుపరి దర్యాప్తు కోసం నిందితులను కస్టడీకి తీసుకుంటామని చెప్పారు. సుమారు రూ.3కోట్ల విలువైన మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని ఉమేర్గా నుంచి సోలాపూర్ వెళ్లే జాతీయ రోడ్డుపై నిందితుల్లో ఒకడైన బాబురావు నుంచి రూ.3 కోట్ల విలువ చేసే 30 కిలోల అల్ప్రాజోలం సీజ్ చేశారు. అలాగే సతారాలోని అమర్ సింగ్ దేశ్ముఖ్ నివాసంలో రూ.12 లక్షల నగదు, రూ. 4 కోట్ల విలువ చేసే సూర్యప్రభ ఫార్మా కంపెనీని సీజ్ చేశారు. అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు వినియోగిస్తున్న ఫోర్డ్ కారును కూడా సీజ్ చేశారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీఐ విజరు బాబు, నార్కోటిక్స్ బృందాన్ని సీపీ అభినందించారు.

# ఘనంగా రాష్ట్రావతరణ వేడుకల నిర్వహణ

హైదరాబాద్.అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల సంబరాలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఈ వేడుకల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ కేంద్రంగా జిల్లాల్లో జూన్ 2న జరుగనున్న ఏర్పాట్లను సమీక్షించారు. జూన్ 2న సీఎం రేవంత్‌రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే జెండా ఆవిష్కరణ, మార్చ్ ఫాస్ట్, ప్రసంగం, అధికారులకు మెడల్స్ పంపిణీ కార్యక్రమాలపై నిర్వహణ ప్రణాళికల్ని అడిగి తెలుసుకున్నారు.

# బ్రహ్మాన్ గాం ఎత్తిపోతల పథకాన్ని భ్రష్టు పట్టించారు

## గత పాలకుల నిర్లక్ష్యమే రైతులకు శాపం

## ఇందిరమ్మ హౌజింగ్ లో అవకతవకలు జరగకుండా చూడండి

## సీతక్క మీరు నిధులు ఇస్తున్నారు ప్రజల తరపున ధన్యవాదాలు

## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ మే 27 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని బ్రహ్మంగావ్ గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గ పాలకుల మూలంగా రైతులకు శాపంగా మారిందని 100 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన బ్రహ్మంగావ్ ఎత్తిపోతల పథకాన్ని భ్రష్టు పట్టించారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్లి అన్నారు. ముధోల్ మండలంలోని బ్రహ్మన్ గాం గ్రామంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క గ్రామ పంచాయతీ భవన కార్యాలయ ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి హాజరైన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే నారాయణరావ్ పటేల్ హాయంలో నిధులు మంజూరు అయితే, వేణుగోపాల చారి హ యంలో ప్రారంభమయ్యాయని, ఆ తర్వాత పది సంవత్సరాల కాలంలో రైతాంగానికి చుక్క సాగునీరు అందకపోవడం పాలకుల నిర్లక్ష్యమే కారణమని అన్నారు. నాలుగు వేల ఎనిమిది వందల ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా ఏర్పాటుచేసిన ఈ ఎత్తిపోతలకు పథకం లక్ష్యం నెరవేరలేదన్నారు. ట్రాన్స్ఫార్మర్లు, పరికరాలు ఎత్తుకు పోతుంటే, సంబంధిత అధికారులు, పాలకుల నిర్లక్ష్య వైఖరి అద్దం పట్టిందన్నారు. ఈ విషయంపై పదేపదే తాను అసెంబ్లీలో మాట్లాడడం మూలంగా నీటిపారుదుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 4 కోట్ల 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. పనులు పూర్తికాగానే ఎత్తిపోతల పథకం మూలంగా ఇక్కడి ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. తలాపునే గోదావరి ఉన్న ఆ జలాలను వినియోగించుకోవడంలో పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నందుకు మంత్రి సీతక్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ పథకంలో అవకతవకలు జరుగుతున్నాయని, నిరుపేదలకు ఇండ్లు కేటాయించాల్సిందిగా కోరారు. అసలైన పేదలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత మంత్రిగా,ఎమ్మెల్యేగా మనపై ఉందన్నారు. ఈ విషయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ఇందిరమ్మలో అవకతవకలు జరిగితే జిల్లా కలెక్టర్ కు, ఎంపీడీవోకు ఫిర్యాదు చేయాలన్నారు.

# సీతక్క మీరైనా మా సమస్యలు పరిష్కరించండి

## పది సంవత్సరాల పాలనలో అభివృద్ధి జరగలేదు

## అర్లీ బ్రిడ్జికి తక్షణమే నిధులు మంజూరు చేయండి

## ముధోల్ లో గిరిజన బాలికల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయండి


## మంత్రి సీతక్క ముందు సమస్యలు వినిపించిన ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ మే లోకేశ్వరం బ్రహ్మంగావ్ 27 అమృత్ తెలంగాణ గత పది సంవత్సరాల బి. ఆర్. ఎస్.పాలనలో జిల్లాలో మంత్రి ఉన్న, ఇక్కడి పాలకులు అధికారంలో ఉన్న అర్లీ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాక రాకపోకలకు ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, ఇక మీరైనా సమస్యను తీర్చాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్లి మంత్రి సీతక్కను కోరారు. మంగళవారం లోకేశ్వరం మండల కేంద్రంలో ఇన్చార్జి మంత్రి సీతక్క కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన పలు సమస్యలను ఆమె ముందుంచారు. అర్లీ వంతెన నిర్మాణం కోసం గతంలో రాస్తారోకోలు ధర్నాలు చేసిన అప్పటి ఎమ్మెల్యే, జిల్లా మంత్రి పట్టించుకోలేదని వాపోయారు. ఈ విషయంలో గత రెండు రోజుల క్రితమే ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని ఫోన్లో మాట్లాడడం జరిగిందని, హామ్ లో నిధులు ఇస్తానని మాట ఇచ్చారని, ఈ విషయంలో మీరు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా ముధోల్ నియోజకవర్గం లో ఆదివాసి బిడ్డలు ఎక్కువగా ఉన్నారని, వారి కోసం ముధోల్ మండల కేంద్రంలో గిరిజన బాలికల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు అయితే ఇక్కడి ఆదివాసి బిడ్డలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి మండల కేంద్రంలో కోటి రూపాయల నిధులతో ఆదివాసి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టాల్సిందిగా సూచించారు. కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం జరిగితే ఆదివాసీలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం గిరి వికాస్ పథకం అమలుచేసి గిరిజన రైతులకు బోరు బావులు వేయించి, మోటర్లు సైతం ఇచ్చిందని, అదేవిధంగా ఆ పథకాన్ని అమలు చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. అటవీ భూముల్లో సాగు చేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని, ల్యాండ్ డెవలప్మెంట్ కోసం నిధులు కేటాయించాలన్నారు. ఈ విషయంలో మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు.



మంత్రితో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్

# నిజాం సర్కార్ గుండెల్లో సింహా స్వప్నం కొమరం భీమ్ ముధోల్ మాజీ ఎమ్మెల్య విట్టల్ రెడ్డి అన్నారు.






మంత్రి సీతక్కను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 27 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండల కేంద్రంలోనీ కొమరం భీమ్ విగ్రహా ఆవిష్కరణ మహొత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్ అన్నారు.అడవిని జీవనోపాధిగా చేసుకొన్న కొమరం భీమ్ నిజాంలను ఎదురించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశాడన్నారు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని..జల్ జంగల్ జమీన్(భూమి,అడవి,నీరు మాదే)లి అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని కొనియాడారు. కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీకలి అని అన్నారు. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారన్నారు. ఆదివాసీల క్షేమం కోసం చివరి వరకు పోరాడని గొప్ప యోధుడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జిల్లాలో 316 విత్తన దుకాణాలలో 14,26,220 పత్తి విత్తన సంచులు వివిధ కంపెనీలకి చెందిన హైబ్రిడ్స్ అన్ని మండలలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రైతులు మీ సమీప డీలర్ వద్ద విధిగా రసీదు పొంది విత్తనాలను కొనుగోలు చేయగలరని అదేవిధంగా రసీదు , విత్తన సంచి పంటకాలం పూర్తి అయ్యేవరకు తమ వద్ద భద్ర పరుచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సమస్త జిల్లా రైతులకు తెలియజేయునది ఎలాంటి నకిలీ విత్తనాల సమాచారం ఉన్న ఈ కింది జిల్లా టాస్కోర్స్ నంబర్స్ కి చంద్రమౌళి CI Taskforce 87126 59965. శివకుమార్ ADA అదిలాబాద్ 8977742854 తెలియచేయాలని రైతులు విత్తనాలు కోనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని జిల్లా పాలనాధికారి తెలిపారు.



# భూముల కొలతల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం జిల్లా పాలనాధికారి రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రం లోని TTDC లో మంగళవారం లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, AD సర్వేలాండ్ రాజేందర్ తో కలసి పాల్గొని సర్వేయర్లకు మెటీరియల్ పంపిణి చేశారు. ఈ నెల 26 నిన్నటి నుండి జులై 26 వరకు సుమారు 50 రోజుల పాటు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. భూముల కొలతల లో సర్వేయర్ల పాత్ర చాలా ముఖ్యమని, భూమి యొక్క సరిహద్దులను గుర్తించడం, కొలతలను తీసుకోవడం, భూమి యొక్క నమూనాలను తయారు చేయడం ద్వారా సర్వేయర్లు భూమిని సరిగ్గా ఉపయోగించుకోవడానికి , ప్లాన్ చేయడానికి సహాయపడతారు. వారు వివిధ రకాల సర్వేలను నిర్వహించి భూమి యొక్క స్థానం, కోణం , దూరాన్ని నిర్ణయించడానికి సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తారన్నారు

సర్వేయర్ల పాత్రను వివరిస్తూ:

భూమి యొక్క సరిహద్దులను గుర్తించడం తదితర వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర కీలకమని భూములకు సంబంధించి శిక్షణలో అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి. గ్రామాలు మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లదే ముఖ్యపాత్ర కనుక సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణకు 155 మంది హాజరయ్యారు. వీరికి సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. శిక్షణ ఉదయం 9.30 నుండి మధ్యహ్నం 1.00 గంట వరకు TTDC లో థియరి, ఉంటుందని అనంతరం ఫీల్డ్ కి వెళ్ళవలసి ఉంటుందన్నారు. అలాగే ఉదయం 8.00 గంటలకు ఫీల్డ్ వర్క్ ఉంటుందని, రెండు బ్యాచ్ లుగా శిక్షణా ఇవ్వడం జరుగుతుందన్నారు శిక్షణ ఇచ్చే నిర్వాహకులు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని, శిక్షణకు హాజరైన సర్వేయర్లు ప్రతీ అంశం పై సందేహాలను నివృత్తి చేసుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటి ఇన్స్పెక్టర్ ఉట్నూర్ రామేశ్వర్, సర్వేయర్ గోవింద్ రావ్, నిషార్ అహ్మద్, ఫ్యాకల్టీ తల్మీనోద్దీన్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# ఆదిలాబాద్ సర్కిల్ వినియోగదారులు మరియు రైతులకు విజ్ఞప్తి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : వర్షాకాలం మొదలైనందున ఎక్కడైనా పోల్స్ పడిపోయిన, వైర్లు ఎక్కడైనా తెగిపడిన...ఇంకా ఏదైనా పవర్ సప్లై కి సంబంధించి ఏదైనా అత్యవసరాలు ఉన్న ఆదిలాబాద్ సర్కిల్ ఆఫీస్ లో ఉన్న కంట్రోల్ రూమ్ 9440811700 కి కాల్ చేసి తెలుప గలరు... రైతులు పొలాలలో ఈ వర్షాకాలంలో ఎక్కడైనా ఏదైనా వైర్లు తెగిపడిన, ఏదైనా సమస్యలు ఉన్న ఎవరికి వారు సరి చేసుకోకుండా వెంటనే సిబ్బంది కి తెలియ చేయాలి... అలాగే వినియోగదారులు అందరూ ఎలాంటి సమస్యలు ఉన్న 1912 కి కాల్ చేసి తెలియపరచండి... విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోండి. ఏవైనా సమస్యలు లేదా



సహాయం కోసం, సర్కిల్ ఆఫీస్ కంట్రోల్ రూమ్ :9440811700 లేదా 1912 కి కాల్ చేసిమాకు తెలుపగలర్.సి. ఇ/కన్స్ట్రక్షన్మరియు (I/C) ఎస్ ఇ/ఆపరేషన్/ఆదిలాబాద్

# వర్షాలు పడుతున్నాయి.. అటవీ భూమి కబ్జా కాకుండా చూడాలి: రేంజ్ అధికారి

డిచ్ పల్లి :అమృత్ తెలంగాణ: గత కొన్ని రోజులుగా అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు కొందరు అటవీ భూములను కాబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తారని, అటవీ భూములు కాబ్జా కాకుండా చూడాలని ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ పేర్కొన్నారు. మంగళవారం అటవీ రేంజ్ కార్యాలయంలో రేంజ్ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన సెక్షన్, బీట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రేంజ్ అధికారి రవి మోహన్ భట్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో అటవీ భూములను కబ్జా కాకుండా ప్రతి నిత్యం పర్యవేక్షించే విధంగా చూడాలని సూచించారు. ఎక్కడైనా ఎలాంటి సంఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందజేసి చర్యలు చేపట్టాలని వారికి సూచించారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, మొరం తరలిస్తే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఉత్తమ ఉద్యోగిగా పేరు తెచ్చుకోవాలి

భువనగిరి :అమృత్ తెలంగాణ: ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ పర్యవేక్షకులు జగన్ మోహన ప్రసాద్ ఆధ్వర్యంలో 30 మంది జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగికి ఉండవలసిన లక్షణాలపై రెవెన్యూ విశ్రాంత ఉద్యోగి సురేష్ తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ ఉద్యోగి విధి విధానాలను తెలియజేసారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10.30 గంటలనుండి సాయంత్రం 5గంటలవరకు విధులు నిర్వర్తించాల్సి ఉన్నా 24 గంటలపాటు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నట్లేనని, పనుల విషయంలో నావల్ల కాదు, లేదు, నేను చేయలేను వంటివి మరచిపోవాలన్నారు. నిత్య



విద్యార్థిగా ప్రతిదీ తెలుసుకుంటునే, తోటి వారికి కూడా తెలియజేస్తూ పరిణితి సాధించాలని, ఉన్నతాధికారుల మన్ననలు పొందాలన్నారు. రెవెన్యూ అధికారిగా ముద్ర పడాలంటే రెవెన్యూ లోని సెక్షన్స్ అన్ని తెలుసుకొని ఉండాలన్నారు.

# విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి.
రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధమై ఉండాలి.
ప్రతి ఒక్క సిబ్బంది విధులను నీతి, నిజాయితీ లతో నిర్వర్తించాలి.
బ్లూ కోర్ట్స్, డయల్ 100 సిబ్బంది మండల పరిధిలోని ప్రతి ఒక్క గ్రామాన్ని వివరానికి ఒకసారి సందర్శించాలి
తలమడుగు పోలీస్ స్టేషన్ ను, లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ
కోసాయి రైల్వే స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బక్రీద్ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 8 చెక్పోస్టులను నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా ఈరోజు తలమడుగు మండలం లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆకస్మికంగా పరిశీలించారు. బక్రీద్ సందర్భంగా జిల్లాలోకి అక్రమంగా అనుమతులు లేకుండా ఎలాంటి పశువుల రవాణా జరగకుండా వివిధ శాఖల సమన్వయంతో చెక్ పోస్ట్ లను 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలని సూచించారు. తదుపరి తలమడుగు పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలను పరిశీలించి ఎస్సై డి రాధిక కు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిశీలన తదుపరి కోసాయి రైల్వే స్టేషన్ కు వెళ్లి రైలు రాకపోకలపై, అక్రమ రవాణా పై ఆరా తీసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బంది ప్రతిరోజూ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. ప్రతి ఒక్క సిబ్బందికి గ్రామాలను కేటాయించి విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలి. గ్రామాల లో జరుగుతున్న ప్రతి ఒక్క సమాచారం తెలుసుకునే విధంగా సమాచార వ్యవస్థను పెంపొందించుకోవాలి. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి. ప్రస్తుతం రానున్నది గ్రామపంచాయతీ ఎన్నికలు గ్రామాలను పోలీసుల పాత్ర కీలకంగా వ్యవహరించబడుతుందని ప్రతి ఒక్కరు అప్రమత్తమై ఉంటూ విధులను నిర్వర్తించాలని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలో ఎలాంటి రౌడీలకు ఆస్కారం లేకుండా రౌడీ షీట్లను ప్రతి నెల సందర్శిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు రిసెప్షన్ట్ పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుల పట్ల సక్రమంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా సిబ్బందిని కేటాయించి పరిష్కరించాలని సూచించారు. ప్రతిరోజు ప్రమాదాల నివారణకు సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలలో గంజాయి పండించడం వ్యాపారం, చేయడం, సేవించడం, లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని సూచించారు. రికార్డుల ను పూర్తిచేసే కోర్టు నందు చార్జిషీట్ దాఖలు చేసి బాధితులకు న్యాయం చేయ విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి రాధిక, ఏఎస్ఐ ఎన్ లక్ష్మణ్, తలమడుగు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాదు నుంచి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు లతో కలిసి సి ఎం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అన్ని జిల్లాలలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించే అధికారులు, మిల్లర్లపై చర్యలకు ఉపేక్షించవద్దని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం 64.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఇందుకు 12,184 కోట్లు చెల్లించామని అన్నారు. ఇప్పటికే 90 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. ధాన్యం కొన్న 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నియంత్రించాలని సి ఎం అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు స్వయంగా విత్తన దుకాణాలను తనిఖీలు చేస్తూ నకిలీ విత్తనాలను నియంత్రించాలని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకం దారులపై పిడి చట్టం నమోదు చేయాలని తెలిపారు. పంటల సాగుకు తగినన్ని విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎక్కడ కూడా విత్తనాల ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఒక మండలం చొప్పున అమలుపరిచిన భూభారతి చట్టం విజయవంతం అయిందని, త్వరలోనే పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని అన్నారు. జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు భూభారతి మూడవ దశ గ్రామ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కలెక్టర్లది కీలక బాధ్యత అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తున్నామని, నిర్మాణ ధరలను నియంత్రించేందుకు మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసి నిర్మాణ సామాగ్రి, మ్యాన్ పవర్ ధరలను నియంత్రణలో ఉంచాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని తెలిపారు. నిర్మాణంలో అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగించి నిర్మాణ ఖర్చులను తగ్గించాలని సూచించారు. అన్ని జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు ఈనెల 29, 30వ తేదీలలో ఆయా జిల్లాలలో పర్యటించి సమీక్షలు నిర్వహించి 1వ తేదీ లోపు నివేదికలను అందించాలన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సి ఎం ఆదేశించారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాలలో సరిపడినన్ని మందులు, తగినంత మంది వైద్యులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కలెక్టర్లంతా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాలో 1 లక్షా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అధికారులంతా కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సీతక్క



అమృత తెలంగాణ నిర్మల్ న్యూస్ : ఇండ్లు లేని నిరుపేదలందరికీ సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క స్పష్టం చేశారు. మంగళవారం ముధోల్ మండలం బ్రాహ్మణగావ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రి సీతక్కకు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, భవనంలోని గదులను పరిశీలించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యగా ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. అనంతరం దౌనెల్లి నుండి మహారాష్ట్ర సరిహద్దు వరకు, తానూర్ బిటి రోడ్డు, ఇతర అభివృద్ధి పనులకుగాను శిలాఫలకాలు ఆవిష్కరించారు అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, దాదాపు రూ.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగడం సంతోషకరమన్నారు. ఇందులో భాగంగా రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ.1.90 కోట్లతో కుంటాల- దౌనెల్లి బీటీ రోడ్, రూ.5.90 కోట్లతో తానూర్ - హుండా బీటీ రోడ్ రినివల్, రూ.10 కోట్లతో ముధోల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. బ్రాహ్మణగావ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొదటి విడతలో ఇండ్లు లేని నిరుపేదులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని, తదుపరి దశలవారీగా అందరికీ ఇండ్లు కల్పిస్తామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, ఎవరికైనా అనర్హులకు ఇండ్లు మంజూరైనట్టు అనుమానం ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చున్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో రూ.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించబడ్డాయని, అర్హులైన నిరుపేదలందరికీ విడతలవారీగా ఇండ్లు అందజేస్తామన్నారు. అనంతరం పలువురు ఇందిరమ్మ ఇండ్ల మహిళా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, శాసనసభ్యులు రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఇంచార్జ్ మంత్రి సీతక్క




కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క

నిర్మల్ జిల్లా ముధోల్ మే 27 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు పథకం మరియు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు దేశంలో ఎక్కడా లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రైతు రుణమాఫీ పథకం ద్వారా సుమారు 21 వేల కోట్లను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఇంకా కొందరి చిన్న చిన్న సమస్యల కారణాలవల్ల రుణమాఫీ కాలేదని అవి కూడా తొందర్లోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ప్రతి ఒక్క సీటు మనం కైవసం చేసుకుని ముధోల్ నియోజకవర్గంలో ఇంకా అభివృద్ధి పథకంలో తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి, మరియు బైంసా ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్ ముధోల్ నియోజకవర్గంలోని పిఎసిఎస్ చైర్మన్లు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాత్రి పూట కడ్తాల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధాన్యపు సంచుల లోడింగ్, లారీల తరలింపు ప్రక్రియ సజావుగా జరుగుతుందో లేదో పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ, ప్రత్యేక సంబంధించిన వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాదాపుగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, ముందస్తు వర్షాల వల్ల వరి ధాన్యం అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు. వరి ధాన్యం కొలుగోలుపై రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని వారికి ధైర్యం చెప్పారు. అధికారులంతా నిరంతరం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రానున్న నాలుగు రోజులు ఉత్తర తెలంగాణా జిల్లాలలో ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు నదులు, వాగులు, వంకల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ తీగలు తెగినట్లయితే లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినపుడు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అత్యవసర అవసరాల కోసం జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 63056 46600 ను సంప్రదించాలని, రైతులు తమ పంటలను సురక్షితంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు అధికంగా కురిసే ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, పంచాయతీ, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

# ముధోల్ ప్రాంత అభివృద్ధికి పెద్ద పీట: మంత్రి సీతక్క



ముధోల్ :అమృత్ తెలంగాణ: ముధోల్ ప్రాంత అభివృద్ధికి పెద్ద పీట వేస్తానని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. ముధోల్ మండలంలోని బ్రాహ్మంన్ గావ్ గ్రామంలో పంచాయతి కార్యాలయ భవనాన్ని మంగళవారం మంత్రి ప్రారంభించారు. అలాగే సుమారు 20కోట్లతో వివిధ అభివృద్ధి పనులను మంత్రి శంకుస్థాపన చేశారు. పంచాయతీ కార్యాలయంలో స్టీల్ బ్యాంకు ను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. గత పాలకుల హయాంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు అన్యాయం జరిగిందని అన్నారు. జిల్లా అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బ్రహ్మంన్ గావ్ లిఫ్ట్ ఇరిగేషన్ కు త్వరలో నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు. సిసి రోడ్లు నాణ్యత గా చేస్తే ప్రజలకు ఉపయోగపడతాయన్నారు. అర్హులకు ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధికి అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని పలువురికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్, కలెక్టర్ అభిలాష అభినవ్, ఆడిషనల్ కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్ కుమార్, ఎస్పీ జానకి షర్మిల,మాజీ ఎమ్మెల్యే విఠల్ రేడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, తెలంగాణ జన సమితి ముధోల్ ఇంచార్జి సర్ధార్ వినోద్ కుమార్,మాజీ సర్పంచ్ రాంరెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి, అఫ్రోజ్ ఖాన్,కోరి పోతన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..

వేములవాడ / వేములవాడ రూరల్ :అమృత్ తెలంగాణ: నియోజవర్గంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం రెండో విడత క్రింద వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆయా గ్రామాల ప్రజలకు 371,వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో ఆయా గ్రామాల ప్రజలకు 333 ఇందిరమ్మ ఇండ్ల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు విప్, కలెక్టర్ తో కలసి పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గం లోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఉద్దేశంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అదనంగా ఇవ్వాలని కోరానని దీంతో ఆయన వెంటనే స్పందించి 1750 మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం త్వరితగతిన ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, రూ.20 వేల కోట్ల రైతు రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు.

పారదర్శకంగా ప్రభుత్వం నిధుల విడుదల

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు.

4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయంలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ వేములవాడ అర్బన్ మండలంలో 371మందికి, రూరల్ మండలంలో 333 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

నిర్మాణాలకు ఇసుక ఉచితం

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి, తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజ్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, తహసిల్దార్, అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తో పాటు తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ లను అరెస్ట్ చేయడం సరి కాదు

చందుర్తి. అమృత్ తెలంగాణ: మండలంలోని ఓ బెల్ట్ షాప్ వద్ద తాగిన మత్తులో అల్ చల్ చేసి న ఘటన అనంత పల్లి లో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఓ బెల్ట్ షాప్ నిర్వహకురాలి వద్ద కు సోమవారం అర్ధరాత్రి నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాకేష్ అనే యువకుడు ఇంటికి వచ్చి లైట్లు అర్పివేసి ఇంట్లోకి చొరబడగా స్థానికులు గమనుంచి ఆ యువకుడి తాడుతో బంధించి చితకబాదారు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి వచ్చి ఆ యువకుడిని అదుపులోకి తీసుకొని విడిచి పెట్టినట్లుగా



తెలిసింది.దీంతో బెల్ట్ నిర్వహణ తో స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# పోలీసు సిబ్బంది విధుల నిర్వహణ సంతృప్తికరం



పెద్దకొడప్ గల్ :అమృత్ తెలంగాణ: పెద్దకొడప్ గల్ కేంద్రంలోని పోలీసు స్టేషన్ లోని సిబ్బంది విధుల నిర్వహణ సంతృప్తికరంగా ఉందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని పోలీసు స్టేషన్లో వార్షిక సంవత్సర తనికేలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిజాంసాగర్ మండల్ నర్సింగరావుపల్లి చౌరస్తా నుండి మద్నూర్ బార్డర్ వరకు రాత్రివేళలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రమాదాలు దొంగతనాలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని వాహనాల వేగాన్ని తగ్గించడానికి జాతీయ రహదారి సిబ్బందితో సంప్రదించి వేగాన్ని తగ్గించే విధంగా చర్యలు చేపడతామని అదేవిధంగా విభాగాల రికార్డులను పరిశీలించారు.


కేసులు నమోదు వాటి పరిష్కారం తీరు చాలా బాగుందని సంతృప్తిని వ్యక్తం చేశారు.ముఖ్యంగా నేరాల నియాత్రణ విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని సమస్యల పరిష్కార దిశలో కృషి చేస్తామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు స్టేషన్లను తనికేలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ విఠల్ రెడ్డి, సీఐ నరేష్, ఎస్సై మహేందర్, సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్



సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: సిరిసిల్లలో ప్రోటోకాల్ వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్న చందంగా మారింది. సోమవారం ప్రొటోకాల్ పాటించాలని డిమాండ్ చేస్తూ, కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టడానికి కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అదే సమయంలో బీఆర్ఎస్ నాయకులు క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకోవడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకరినొకరు తోపులాట చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అప్పటికే క్యాంపు కార్యాలయం వద్ద భారీగా మోహరించిన పోలీసులు ఇరువర్గాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో పోలీసులు లాఠీ ఛార్జి చేసి ఇరు వర్గాలను చెదర గొట్టారు. పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇరు వర్గాల ఘర్షణలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?

రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్



చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.


# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!

కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది.



సుందర్ .సి–ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.



అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com